CCPS – An AIChE Technology Alliance – Center for Chemical Process Safety
www.aiche.org/ccps

Process Safety Beacon – 10 Year Anniversary
http://www.aiche.org/CCPS/Publications/Beacon/index.aspx
Messages for Manufacturing Personnel

This issue sponsored by
ioMosaic
www.iomosaic.com

# నవంబర్ 2012కి సంబంధించిన “లోపాలను పట్టుకోండి”

జనవరి 2013

**పోటీలకు చెందిన కొన్ని సమాధానాలు :**

ముందుగా నవంబరు 2012 “లోపాలను కనుక్కోండి' పోటీలలో పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు. మీకు మా కృతజ్ఞతలు ఎందుకనగా మా పోటీలపై శ్రద్ధతో పాల్గొన్నందుకు మరియు సర్వేలో కూడా పాల్గొని బికాన్‌పై మీ యొక్క విలువైన అభిప్రాయాలను తెలిపినందుకు. పోటీదారుల నుండి సమాధానములన్నింటిని అందుకోకుండానే ఈ బికాన్ తయారుచేయడం జరిగింది. అందువల్లనే పాఠకులు వందల, వేల సంఖ్యలలో తెలియజేసిన అదనపు సమస్యలను, ప్రమాదాల గురించి ఇందులో పొందుపరచలేకపోయాను. ఫలితాలను విశ్లేషించడంలో ఉదారంగా వ్యవహరించుము, సరియైన సమాధానాలను గుర్తించి, దానితోపాటుగా గుర్తించబడిన అదనపు లోపాలను, ప్రమాదాలను నమోదు చేశాము. కొన్నింటిని ఈ దిగువ తెలియజేయడమైనది.

1. ఇది ఒక సులువైనది! పైపింగ్ సపోర్టు అత్యంత బలహీనంగా ఉంది.
2. రప్చర్ డ్రిస్క్‌కు, రిలీఫ్ కవాటానికి మధ్య ఉన్న పీడనము – ఎమర్జన్సీ రిలీఫ్ వ్యవస్థపై ప్రభావితము చేస్తుంది. రప్చరు పీడనం కంటే పీడన వ్యత్యాస పీడన ఎక్కువైనచో రప్చరు డిస్కు పేలుతుంది. దిగువ వైపు పీడనం కావలసిన ప్రోసెస్ పీడనము అయినచో, డిస్కు పేలే ప్రమాదం ఉండేది కాదు.
3. అప్రమత్తంగా విధి నివృత్తించమని చెప్పినప్పటికీ బోనెట్ లోగల ప్లగ్, భద్రతా సేఫ్టీ వాల్వును మూసివేయబడినది. ఇది వాల్వు విప్పునపుడు పీడనముపై ప్రభావము చూపును. (ఈవాల్వు లోడ్ చేసేటప్పుడు ఉపయోగపడుతుంది)
4. మార్చుటకు వీలైనటువంటి పైపులు వాడుట వలన అవి సక్రమంగా అమర్చడము జరగదు. పైగా ఫ్లాంజ్‌పై గల బోల్టు పోయింది, ఫ్లాంజ్‌లు ఒకదానికొకటి సమాంతరంగా లేవు.
5. అన్ని పంపులు ఒకేలా ఉన్నవి మరియు గుర్తించుటకు మార్కింగ్ లేదు.
6. వాల్వు మరియు ఇతర పైపు ఫిటింగులో పీడనము పడిపోవుటం వలన రిలీఫ్ వాల్వు పాడై వుండవచ్చును. రిలీఫ్ వాల్వును కట్టుటకు బ్లాక్‌వాల్వు కనబడలేదు.
7. ఫోటోలో అనేక ప్రమాద ఘంటికలు కలవు. వాటిలో కొన్ని. (మిగిలినవి మీరు కనుక్కోవచ్చు.)
   - స్టోరేజీ ట్యాంక్‌పై సరియైన లేబుల్ కనబడలేదు.
   - కళ్ళను శుభ్రం చేసుకునేందుకు ఐవాష్ గానీ, సేఫ్టీ షవర్ గానీ లేదు.
   - చిత్రంలో గల వ్యక్తి, వ్యక్తిగత భద్రతా వస్త్రాలను, ధరించలేదు.
   - ట్యాంక్ ట్రక్‌లవద్ద, టైర్లవద్ద చోకులు లేవు.
   - రసాయనాలు ఒలికితే గట్టు కట్టబడి లేదు.
   - మంచువల్ల జారుట లేదా ఒరుగుట వలన ప్రమాదాలకు తావు ఉంది.
   - ట్రాక్‌ను వెనుకకు రాకుండా లేక పైపులు వెనుకకు రాకుండా ఆపే పరికరాలు లేవు.
   - అన్‌లోడు ఫ్లాట్‌ఫామ్ సరియైనంత లేదు
   - అన్‌లోడ్ చేసిన తరువాత హెూసులోని పదార్థమును ఓర్చుటకు సరియైన ఏర్పాటు లేదు.
   - అన్‌లోడింగ్ పైపుపై ప్రేజర్ గేజ్‌లు లేవు.
   - పంపు డౌన్ స్ట్రీములో వాల్వు హేండిల్ చాలా ఎత్తులో అమర్చారు.
   - అన్‌లోడ్ చేసే పైపుకు సరియైన సపోర్టులేదు.




## తరచూ అప్రమత్తంగా ఉండటమే భద్రతకు హేతువు

AIChE © 2013. All rights reserved. Reproduction for non-commercial, educational purposes is encouraged. However, reproduction for the purpose of resale by anyone other than CCPS is strictly prohibited. Contact us at ccps_beacon@aiche.org or 646-495-1371.